మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంప్రదించండి
సెల్:6305539214

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 266 30 శనివారం, మార్చి 2024 పేజీలు: 4/వెల రూ5/-

## బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని
# ఆగ్రహం



**కేటీఆర్ అలా మాట్లాడితే ఏమవుతుంది... చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటాడు:**
**సీఎం రేవంత్ రెడ్డి**
**ఫోన్లు కొంతమందివి విన్నాం... వింటే ఏమవుతుందని కేటీఆర్ సిగ్గులేకుండా**
**మాట్లాడుతున్నారని ఆగ్రహం**
**అలా మాట్లాడినందుకు కేటీఆర్ ఫలితం అనుభవిస్తారని హెచ్చరిక**

ఫోన్ ట్యాపింగ్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారి స్పందించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఫోన్‌లు విన్నాం... వింటే ఏమవుతుందని కేటీఆర్ అచ్చోసిన ఆంబోతులా మాట్లాడుతున్నారని... కానీ ఏమవుతుంది...? చర్లపల్లిలో చిప్పకూడు తింటాడని హెచ్చరించారు. కేటీఆర్ పచ్చి తాగుబోతులా మాట్లాడుతున్నారని విమర్శించారు. అలా మాట్లాడటానికి సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. అందుకు ఫలితం అనుభవిస్తారన్నారు. గద్వాల, అలంపూర్ ప్రాంతాల్లోని బోయల సమస్యలు తనకు తెలుసునన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కానీ మీరు వారిని... వీరిని చూడవద్దని... పూర్తిగా కాంగ్రెస్ వైపు ఉండాలని కోరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది అటు... కొంతమంది ఇటు ఉన్నారని... కానీ ఇప్పుడు ప్రభుత్వం వచ్చింది కాబట్టి కాంగ్రెస్ వైపు నిలబడాలని కోరారు. 100 రోజుల్లో ఢిల్లీలో చర్చించుకునే విధంగా సుపరిపాలన అందించామన్నారు. ఈరోజు సచివాలయానికి వెళ్లి సమస్యలు నేరుగా చెప్పుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని విమర్శించారు. మహబూబ్ నగర్‌కు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఏం చేశారు? అని నిలదీశారు. గద్వాల కాంగ్రెస్ గెలిచే సీటు అని ధీమా వ్యక్తం చేశారు. గద్వాల కోటను కాపాడింది బోయలేనని.. ఇప్పుడు వారు కాంగ్రెస్‌కు అండగా నిలబడాలన్నారు. ఓటు చాలా విలువైనదని.. కాబట్టి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందుకే తాను ఢిల్లీ నుంచి వచ్చి బిజీ షెడ్యూల్‌లో కూడా ఓటు వేశానన్నారు. మోదీ పదేళ్లుగా ప్రధానిగా ఉన్నారని... డీకే అరుణ గతంలోనూ ఎంపీగా పోటీ చేసిందని కానీ ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు.

## సినిమా హాళ్లల్లో ఇష్టారీతిన రేట్లు పెంచితే
# ఊరుకోం



2లో

**ఫోన్ ట్యాపింగ్‌లో సుమోటో కేసు పెట్టాలి**
**కెటిఆర్ స్వయంగా ట్యాపింగ్ ఒప్పుకున్నాడు**
**మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలు**
హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):

## కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది

**దీనిని ఎవరూ కాదనలేని సత్యం**
**కాంగ్రెస్‌లో చేరడంలో ఎలాంటి రాజకీయం లేదన్న కెకె**
**కడియంను పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్**
**అంగీకరించిన కడియం, కావ్యలు**
హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):

2 లో

## పార్టీ వీడిన వారు కాళ్లు మొక్కినా
# వెనక్కి తీసుకోం

**ఆకుల రాలే కాలం ఇది**
**పనికరాని ఆకులు చెత్తలో పడుతున్నాయి**
**కష్టకాలంలో ఉంటే ద్రోహం చేసి వెళుతున్నారు**
**పార్టీని వీడుతున్న వారిపై మండిపడ్డ హరీష్ రావు**
సిద్దిపేట,మార్చి29(మరో ఉదయం):





2లో

## ఆ ఇద్దరూ కాళ్లు పట్టుకున్నా
# రానివ్వం

**పార్టీలో ఉంటూనే**
**వెన్ను పోటు పొడిచారు**
**పిచ్చోని లెక్క ఆ ఇద్దరినీ నమ్మాను**
**రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలపై కెటిఆర్ విమర్శలు**
**చేవెళ్ల సమీక్షకు డుమ్మా కొట్టిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**
హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):

మిగతా 2 లో





## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

**పార్లమెంట్ ఎన్నికల తరవాత**
**కాంగ్రెస్ ఔట్**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్య**
మహబూబ్‌నగర్,మార్చి29(మరో ఉదయం):

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే ఎన్నికల తర్వాత మరింత బలహీనపడే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరోసారి దేశానికి ఎవరు ప్రధాని కావాలోప్రజలు నిర్ణయం తీసుకున్నారని.. అందుకు మోదీనే సరైన నాయకుడిగా గుర్తించారని తెలిపారు. కర్ణాటకలో 90 శాతం ఎంపీ స్థానాలు బీజేపీ గెలుస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో రియాల్టర్లు, బిల్డర్లను, వ్యాపారులను సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీ ట్యాక్స్ కోసం వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోల్డ్ స్టోరేజ్‌లో ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు. విద్యుత్ కోతలు మొదలయ్యాయని.. తాగునీటి ఎద్దడి నెలకొందని అయినా ప్రభుత్వానికి పట్టింపులేదని అన్నారు. రాష్ట్రంలో దొంగలు పోయి.. గజదొంగలు వచ్చారని ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పాలన నాలుగు ప్రధాన అంశాలపై సాగుతుందని అన్నారు. భవిష్యత్‌లో ఎట్టి పరిస్థితిల్లోనూ ఎరువుల ధరలు పెంచరాదని కేంద్రం నిర్ణయించిందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని చెప్పారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



మార్పు కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు

### నాటి చీకటి రోజుల

### గురించి చర్చించాలి.

లక్ష్మీపార్వతిని అడ్డం పెట్టుకుని ..ఆమెను బూచిగా చూపి ఎన్టీఆర్‌కు బాబు వెన్నుపోటు పొడిచారు. నేటికీ ఈ ఘటనపై ఏనాడు కూడా చంద్రబాబు కానీ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కానీ క్షమాపణలు కోరలేదు. తెలుగుదేశం పార్టీని, సిఎం పదవిని వెన్నుపోటుతో లాక్కున్న చంద్రబాబు ఏనాటికీ క్షంతవ్యుడు కాదని కొడాలి నాని లాంటి వారు నిత్యం విమర్శిస్తూనే ఉన్నారు. ఎన్టీఆర్ పదవీచ్యుతుడు కాకుండా ఉండివుంటే ఆయన ప్రధాని పదవిని అధిష్టించేవారని కొందరి అభిప్రాయం. ఇకపోతే ఎన్టీఆర్ బొమ్మకు దండలు వేయడం మాత్రం చంద్రబాబు బాగా అలవాటు చేసుకున్నారు. రెండెకరాల ఆసామి అయిన చంద్రాబాబు రాజకీయాల్లో వేలకోట్లు ఎలా సంపాదిం చాడో చర్చించాలి. కాంగ్రెస్ హయాంలో ఇందిర ప్రధానిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే అదే కాంగ్రెస్‌తో చంద్రబాబు తన రాజకీయ ప్రాపకం కోసం జట్టుకట్టాడు. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ పెద్దల పాదాల కింద పడి నలుగుతున్న రోజుల్లో... మాటిమాటికి ముఖ్య మంత్రులను మారుస్తూ, వారిని అవహేళన చేస్తూ, కీలుబొమ్మలుగా ఆడిస్తున్న రోజుల్లో... తెలుగు వారంటే మద్రాసీలుగా పరిగణిస్తున్న రోజుల్లో.. తెలుగువారి ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. కాంగ్రెస్ పాలనపై ఎన్టీఆర్ దండయాత్రచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో పార్టీని అధికారం లోకి తీసుకుని వచ్చి సంచలనం సృష్టించారు. తెలుగు ప్రజల పౌరుష ప్రతాపాలకు పదును పెట్టగల కార్యశూరుడి ఎన్టీఆర్ ఆవిర్భవించారు. అద్భుతమైన పాలన అందించారు. కానీ నమ్మి నెత్తిన పెట్టుకున్న సొంత అల్లుడు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు కలసి వెన్నుపోటు పొడిచారు. నాటి గవర్నర్ కృష్ణకాంత్‌ను అడ్డంపెట్టుకుని అధికారాన్ని చంద్రబాబు చెర పట్టారు. ఈ క్రమంలో చంద్రబాబు క్యారెక్టర్‌పై టిడిపి కార్యకర్తలు చర్చించాలి. ఓట్లేసి గెలిపించిన నేతను పదవీచ్యుతుడిని చేశారు. సొంత మామ అన్న కనీస గౌరవం లేకుండా పదవికోసం అక్రమ రాజకీయాలకు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు పాల్పడిన తీరుపై తెలుగుజాతి మండిపడుతోంది. చంద్రబాబు ఆ తరవాత ఎప్పుడూ సొంతంగా ఏనాడూ గెలవలేదు. వాజ్‌పేయ్ హవాలో,మోడీ హవాలో మాత్రమే గెలిచిన సందర్భం గమనించాలి. ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తే బాబు దానికి తూట్లు పొడిచే మద్యానికి బార్లాగా గేట్లు తెరిచారు. ఇవాళ మద్యపాన నిషేధం గురించి జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న టిడిపి లేదా చంద్రబాబు.. ఆనాడు ఉమ్మడి ఎపిలో మద్యపాన నిషేధాన్ని ఎందుకు ఎత్తివేశారో చెప్పాలి. ప్రజలు దీనిని నిలదీయాలి. నిజానికి ఓ సమున్నత లక్ష్యంతో ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చారు. ఎన్టీఆర్ నుంచి అధికారన్ని లాక్కున్న చంద్రబాబు అలా ఎన్టీఆర్ పథకాలకు తూట్లు పొడిచారు. కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలకు పెంచారు. జనతా వస్త్రాలను పక్కన పెట్టారు. పేదలను విస్మరించి పెద్దలతో జతకట్టారు. ఇన్ని రకాలుగా టిడిపిని భ్రష్టు పట్టించిన చంద్రబాబు ఇవాళ ఎన్టీఆర్‌ను తలచుకుంటూ.. ఆయనకు నివాళి అర్పించినంద మాత్రాన పాపాలు కడిగేసుకున్నట్లు కాదు. 1982 మార్చి 29న ఎన్టీఆర్ పార్టీ ప్రకటించిన సందర్భం ఓ ఉద్విగ్నమైనది. ఆరోజు హైదరాబాద్, సాయకాలం పూట న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్.. ఎన్టీఆర్ అభిమానులతో ఆ ప్రాంగణం సందడిగా ఉంది. తెలుగువారి తెరవేలుపు నందమూరి తారకరామారావు పార్టీ ప్రకటన చేస్తారని తెలియడంతో యువత కూడా పెద్ద ఎత్తున వచ్చింది. ప్రాంగణం జనంతో నిండిపోయింది. అప్పుడే ఎన్టీఆర్ రావడంతో కోలాహలం మొదలయ్యింది.. రాజకీయ ప్రవేశం గురించి చెప్పిన ఎన్టీఆర్ పార్టీ పేరు కూడా అక్కడే ప్రకటించారు. ఓ అరగంట పాటు ప్రసంగించారు. పార్టీ పేరు తెలుగుదేశం అని అనగానే కేరింతలు, చప్పట్లతో ఆ ప్రాంగణం మారుమోగింది. అలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ప్రాంతీయపార్టీల చరిత్రలోనే ఓ కొత్త శకానికి నాంది పలికింది. ఆనాడు పార్టీ ప్రకటించిన సందర్భంలో ఈనాటి చంద్రబాబు లేడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉన్నాడు. ఎన్టీఆర్ పై పోటీచేసి ఓడిస్తానని ప్రకటించాడు. అలా ప్రకటించి ఎన్నికల్లో ఓడిపోయాడు. తరవాత అల్లుడు అన్న ట్యాగ్‌తో పార్టీలో చేరి ఎన్టీఆర్‌నే మింగిన ఘనుడు చంద్రబాబు. దీనిని చరిత్ర కాదనలేని సత్యం. అలా పార్టీని ప్రకటించిన ఎన్టీఆర్ చైతన్య రథం సిద్ధం చేసుకుని.. కుమారుడు హరికృష్ణ సారథిగా ముందుకి కదిలారు. తెలుగుదేశం పిలుస్తోంది..రా..కదలిరా అనే నినాదం ఊరూరా మార్మోగింది. ప్రజల అభిమానానికి దాసోహమంటూ అడుగడుగునా ఆయనకు జననీరాజ నాలు పలికారు. రాష్ట్రచరిత్రలో అలాంటి చైతన్య యాత్ర మరొకటి లేదనిపిస్తుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీని.. కొన్ని నెలల వయసున్న పసికందు లాంటి పార్టీ చిత్తు చేసి ఓడించడం చరిత్ర లోనే అపూర్వం. ఆ ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. ఎన్టీఆర్ ప్రచార ప్రభంజనం కాంగ్రెస్ అధికార మదాన్ని మట్టికరిపించింది. కేవలం తొమ్మిదినెలల క్రితం అంకురార్పణ జరిగిన పార్టీ అధికారపార్టీ అంచనాలకి అందని రీతిలో అపూర్వ విజయం సాధించింది. 1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. తెలుగుదేశం 199 సీట్లు సాధించింది. కాంగ్రెసుకి కేవలం అరవై మాత్రమే దక్కాయి. ఈ విజయం రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లోనే ఓ అద్భుత విజయం. పోటీ చేసింది ఎవరైనా ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుంటే చాలు విజయం వరించింది. తెలుగుదేశం జెండా రాష్ట్రం నలుమూలలా సగర్వంగా రెపరెపలాడింది. అలా కాంగ్రెస్‌లో ఓటమిపాలైన చంద్రబాబు అధికారంలో ఉన్న ఎన్టీఆర్ పంచన చేరి.. మామకే వెన్నుపోటు పొడిచన తీరు తెలుగుజాతి ఏనాడు మరచిపోదు.

మొదటి పేజీ తరువాయి

## సినిమా హాళ్లల్లో ఇష్టారీతిన రేట్లు పెంచితే ఊరుకోం

ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కెటిఆర్‌ను సుమోటోగగా కేసు పెట్టి అరెస్ట్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్లపై దాడులు జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్‌మెంట్ టీంలు సినిమా హాళ్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్లకు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్టీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బ్జడెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమాను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగు తోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఇక పనిలో పనిగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయ పడుతున్నట్టు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలిపారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామంతా ఉన్నామన్నారు. హైదరాబాద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

## ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్

### మెట్రోలో 5. 28 లక్షల మంది రాకపోకలు

**హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):**

ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా మెట్రో రైళ్లలో అర్ధరాత్రి వరకు ప్రయాణికులు రాకపోకలు సాగించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ నేపథ్యంలో మెట్రో అధికారులు రైళ్ల సమయాన్ని అదనంగా పొడిగించారు. ఈ మేరకు చివరి రైలును అర్ధరాత్రి 12.15 గంటల వరకు నడిపించారు. కాగా, రాత్రివేళ ప్రవేశం కల్పించిన నాగోలు, ఉప్పల్ స్టేడి, ఎన్‌జీఆర్ఐ స్టేషన్ల నుంచి ప్రయాణికులు తరలివెళ్లారు. కేవలం ఉప్పల్ స్టేడియం నుంచే దాదాపు 28వేల మంది ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు. రోజువారీ ప్రయాణికులు 5 లక్షల మంది ఉండగా.. బుధవారం మ్యాచ్ సందర్భంగా 5.28 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఇదిలా ఉండగా, మ్యాచ్ ముగిసిన వెంటనే ఉప్పల్ స్టేడియం స్టేషన్ వద్ద రద్దీ ఎక్కువగా ఉండడంతో 20 నిమిషాల పాటు మెట్రో ప్రవేశద్వారం మూసివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది ఆర్టీసీ బస్సుల ద్వారా సికింద్రాబాద్‌కు చేరుకుని అక్కడి నుంచి తమ గమ్యస్థానాలకు చేరారు

## కడియం శ్రీహరి నమ్మకద్రోహి

### పార్టీలో చీడపురుగులా చేరాడు

### దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### వరంగల్ బిరాఎస్ నాయకుల డిమాండ్

**వరంగల్,మార్చి29(మరో ఉదయం):**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి నమ్మకద్రోహి అని, ఆదరించిన పార్టీని అవమానించారని వంగల్ బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కడియం కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తరవాతనే కడియం పార్టీ మారాలన్నారు. కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆయన ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

## పార్టీ వీడిన వారు కాళ్లు మొక్కినా వెనక్కి తీసుకోం

కష్టకాలంలోఉన్న సమయంలో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని, అలాంటి వారంతా పనికిరాని ఆకుల మాదిరిగా పార్టీని వీడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇవాళ మన పార్టీ నుంచి కొంతమంది నాయకులు బయటకు పోతున్నారు.. కార్యకర్తలు ఎవరూ వెళ్లడం లేదు. ఎవరైతే మధ్యలో మన పార్టీలోకి వచ్చారో.. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు ఎవడైతే పార్టీ నుంచి పోయారో.. రేపు కాళ్లు మొక్కినా పార్టీలోకి రానిచ్చేది లేదని పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఎట్టి పరిస్థితుల్లో వారిని పార్టీలోకి రానిచ్చే పరిస్థితి లేదు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. ఇది అన్యాయం కాదా..? ఏం తక్కువ చేసింది పార్టీ వారికి.. అన్ని అవకాశాలు ఇచ్చింది. పార్టీకి అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది ఆకులు రాలేకాలం.. ఇప్పుడు అట్లనే మన పార్టీలో నుంచి కొన్ని పనికిరాని ఆకులు చెత్తకుప్పలో కలిసి పోతున్నాయి. ఆకులు పోయాక మళ్లీ కొత్త చిగురు వచ్చి ఆ చెట్టు వికసిస్తుంది. కొన్ని ఆకులు పోయినట్టు కొంతమంది నాయకులు పోవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం, ఈ ప్రాంతం కోసం పని చేసేపార్టీ. అసలు రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? ఉద్యమంలో జై తెలంగాణ అనలేదు. ఇప్పుడు కూడా అనడం లేదు. కనీసం ఏనాడైనా అమరవీరుల స్థూపం వద్ద రెండు పూలు పెట్టలేదు. తెలంగాణ మీద ప్రేమ లేదు ఆయనకు. తెలంగాణ కోసం పోరాడింది మనం. రాజకీయంగా లబ్ది పొందేందుకు వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అడ్డా.. మెదక్ ఎంపీ స్థానంలో ఇప్పుడు కూడా బీఆర్ఎస్ గెలిచి తీరాల్సిందే. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో పట్టున పది మంది లేకున్నా.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి.. రానే రాదు కానే కాదు అన్న తెలంగాణ తెచ్చి పెట్టిండు. తెలంగాణ వస్తదంటే ఆ రోజు ఎవరూ నమ్మలేదు.. కానీ కేసీఆర్ తెలంగాణను తెచ్చిపెట్టిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది

కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చిందని, ఈ నిజాన్ని ఎవరూ కాదనలేరని బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్న మాజీ సీఎం కేసీఆర్ స్లోగన్‌తోనే ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పారు. నిజానికి తెలంగాణ రాగానే ఆనాటి టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని చెప్పిన మాట కూడా వాస్తవమని అన్నారు. శుక్రవారం నాడు తన నివాసంలో కేశవరావు మీడియాతో మాట్లాడుతూ... 85 ఏళ్లున్న తాను 55 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్‌గా, నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ తనకు చాలా ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కొంత ఆలస్యం చేయడం వల్ల ఆ పార్టీతో తనకు కొంత తేడా వచ్చిందని కేశవరావు చెప్పారు. తెలంగాణ గురించి కేసీఆర్ ఆలోచించక ముందే తాము ఆలోచించామని అన్నారు. తన కొడుకు విప్లవ కుమార్ కోరిక మేరకు ఆనాడు టీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. చాలా బాధతో తాను ఆనాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. పాటలు, ధర్నాల వల్లనో తెలంగాణ రాలేదన్నారు. పార్లమెంట్‌లో ఫైట్ చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ కారణం తెలుసుకోని.. పార్టీని సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన కుటుంబం పార్టీని నడుపుతుందన్న మెసేజ్ ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసిందని చెప్పారు. యువకులను ముందు పెట్టీ బీఆర్ఎస్ పార్టీని నడిపించాలని చెప్పారు. 13 ఏళ్ల తీర్థయాత్ర తర్వాత తాను తిరిగి సొంత ఇంటికి చేరుకునే సమయం వచ్చిందని వివరించారు. తన కూతురు శనివారం కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు ప్రకటించారు. రాజకీయ అవకాశవాదంతో తాను పార్టీ మారట్లేదన్నారు. తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ ఆ నాడు చెప్పారని.. కానీ మాటమీద ఎందుకు నిలబడలేదని ప్రశ్నించారు. విలీనం చేయకపోవడం కూడా పార్టీ మారాలన్న నిర్ణయానికి ఓ కారణమని చెప్పారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. కేసీఆర్‌ను కూడా ఇండియా కూటమిలో చేరమని సలహా ఇచ్చానని అన్నారు. బీఆర్ఎస్ విషయంలో తాను తప్పు చేస్తే మన్నించాలని కోరారు. తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని.. మళ్లీ ఎన్నికలొచ్చిన తర్వాత కాంగ్రెస్ నుంచి పోటీ చేయమంటే చేస్తానని కేశవరావు తెలిపారు. ఇదిలావుంటే ఉదయం కె తనకూతురుతో కలసి సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. పార్టీల చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మరోవైపు మాజీమంత్రి, ఎమమెల్యే కడియం శ్రీహరిని పార్టీఓకి రావాల్సిందిగా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ ఆహ్వానించారు. ఉదయం ఆమె మల్లురవి తదితర నేతలతో కలసి కడియం ఇంటికి వెళ్లారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో మాజీ ఉపముఖ్య మంత్రి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేయబోతున్నారు. కాంగ్రెస్ నేతలు వచ్చి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఆమె ఇప్పటికే వరంగల్ లోక్ సభకు బిఆర్ఎస్ నుంచి పోటీచేయబోవడాన్ని విరమించుకున్నారు. కడియం శ్రీహరి ఇటీవల బిఆర్ఎస్ పై వచ్చిన అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ వంటివి పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. కడియం కుటుంబం పార్టీ మార్పు బిఆర్ఎస్ పార్టీకి ఓ ఎదురు దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన అనుయాయులు, కార్యకర్తలతో చర్చించి పార్టలో చేరుతానని శ్రీహరి ప్రకటించారు.

## మాపై సోషల్ మీడియాలో అవాస్తవాలు

### మేం బిఆర్ఎస్ పార్టీని వీడేది లేదు

### మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వష్టీకరణ

**హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):**

ఇవాళ సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు. తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చె÷–లలెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బంది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అసవరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలియకపోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రావాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మెదక్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**మెదక్,మార్చి29(మరో ఉదయం):**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడేసందర్భంగా వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. శిలువకు తనకు తానే లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ దినమున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈ రోజు ప్రత్యేకత. చర్చి ప్రేసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు.ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. గుడ్ ÷–రెల్గ÷డే సందర్భంగా మెదక్ డయాసిస్ పరిధిలోని పలు జిల్లాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది.

## స్క్రాప్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాళ్లగూడ రోడ్లో ఉన్న ఓ స్క్రాప్ దుకాణంలో శుక్రవారం అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, పక్కనే సిలిండర్ గోదాం ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

## కెటిఆర్‌పై హన్మకొండలో కాంగ్రెస్ నేతల కేసు

**హనుమకొండ,మార్చి29(మరో ఉదయం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పిసిసి నాయకుడు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి రూ.2,500 కోట్లను కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద వసూలు చేసి ఢిల్లీకి పంపించారని కెటిఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపి లోకి వెళతారని అబద్ధాలు చెప్పి సిఎం స్థాయిని తగ్గించేలా మాట్లాడారని, తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కెటిఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో హనుమకొండ పోలీసులు కెటిఆర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి హైదరాబాద్ బంజారాహిల్స్‌కు కేసును బదిలీ చేశారు.

# టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

## ఎన్టీఆర్ చిత్రపటానికి కనకమేడల నివాళి

**న్యూఢిల్లీ,మార్చి29(మరో ఉదయం):**

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ , కార్యాలయం సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ..టీడీపీ స్థాపించి 43 ఏళ్లు అయ్యిందన్నారు. తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, నటరత్న ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రజలందరికీ కనకమేడల శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన ఆరు నెలలు తిరగకుండానే అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయమని పిలుపునిచ్చారని కనకమేడల పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఎన్టీఆర్ ఇచ్చిన విషయాన్ని కనకమేడల గుర్తు చేశారు. రైతులకు 50 రూపాయలకు ఎన్టీఆర్ కరెంట్ అందించారని తెలిపారు. అనేక ఏళ్ల పాటు టీడీపీ అధికారంలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవలు అందించారన్నారు. కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటులో ఎన్టీఆర్‌ది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఏపీలో కొన్ని దుష్ట శక్తులతో పార్టీ బలహీన పడిందని.. కానీ ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధిస్తామన్నారు. టీడీపీ కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తుందని కనకమేడల తెలిపారు.

# అవినీతి, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ వ్యవహారాల ప్రస్తావన

### బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టిన కడియం కావ్య వ్యాఖలు

### ఎంపి అభ్యర్థుల్లో గుబులు పుట్టించిన కామెంట్స్

### క్షేత్రస్థాయి పరిస్థితులను పట్టించుకోని అధినాయకత్వం

**హైదరాబాద్,మార్చి29(మరో ఉదయం):**

కడియం కావ్య పోతూపోతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ పరువును తీసాయి. కవిత లిక్కర్ స్కామ్, ట్యాపింగ్ వ్యవహారాలు బిఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను చాటుతున్నాయని తెలిపారు. అందుకే తాను పోటీ చేయలేక పోతున్నానని అన్నారు. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్ ఎంపిలుగా పోటీ చేస్తున్న వారికి కూడా ఆమె వ్యాఖ్యలతో నష్టం జరిగే అవకాశం ఉంది. దీనిపై సర్వత్రా చర్చ సాగుతోంది. మరోవైపు సమీక్షా సమావేశాల్లో కెటిఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలను కూడా నేతలు, కార్యకర్తలు సహించలేకపోతున్నారు. లోక్‌సభ స్థానాల వారీగా చేస్తున్న సమీక్షా సమావేశాల సందర్భంగా అగ్రనేతల వ్యవహారశైలిపై బీఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి కనిపిస్తోంది. నియోజకవర్గాల వారీ సమీక్ష సమావేశాల్లో రేవంత్ రెడ్డిని తిట్టి ఎన్నికల్లో దున్నిపారేస్తామని ప్రసంగించి వెళ్లిపోతున్నారు. కేటీఆర్ ప్రధానిపైనా, ముఖ్యమంత్రిపైనా నోరు పారేసుకోవటం, దుర్భాషలాడటం చేస్తున్నారు. అవి మీడియాలో హైలెట్ కావొచ్చు కానీ.. ఎన్నికల్లో ఎలా ఉపయోగపడతాయని క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సభల్లో అలాంటి విమర్శలు చేసుకోవచ్చు కానీ.. సమీక్షల్లో చేయాల్సిన అవసరం ఏమిటనేది సమావేశాలకు హాజరయ్యే వారికీ అర్థం కావడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం లేదు. కనీసం సమీక్షకు ఆహ్వానించిన వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా ఏ మాత్రం ప్రయత్నించడంలేదు. దీంతో ద్వితీయ శ్రేణి క్యాడర్‌లో అసహనం పెరిగిపోతోంది. పరిస్థితి దిగజారిపోతూంటే.. కేటీఆర్ సమీక్షల పేరుతో పిలిచి .. ఇలా ప్రసంగాలు ఇచ్చి పంపిం చేస్తూండటంతో చాలా మంది ఆసక్తి కోల్పోతున్నారు. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలపై హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. అభ్యర్థులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. కానీ అసలు సమీక్ష అంటూఏమీ జరగలేదు. ఎంపీ స్థానంలో బలాబలాలేంటి..? బలహీనత లేంటి..పొర పాట్లేంటి..? వాటిని ఇప్పుడు ఎలా అధిగమించాలనే సమీక్షలు, చర్చలు జరగగడం లేదు. అధిష్టానం వద్ద పలుకుబడి కలిగిన ఒకరిద్దరు నేతలు మాట్లాడటం, ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌తో మాట్లాడించి, వెంటనే సమావేశాన్ని ముగింప జేయటం పరిపాటిగా మారింది. తమను ఓడించి ప్రజలు తప్పు చేశారని.. వారు తప్పు తెలుసుకుంటారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. కేటీఆర్ పదేపదే ఈ రెండు శాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుకున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరిస్తే అవి మరో రూపంలో ముందుకు వస్తాయన్న వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది. తెలంగాణలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేటీఆర్ తీరు చూస్తుంటే? ఆయన ప్రజా తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని సులువుగానే అర్థమవుతుంది. రాజకీయాల్లో అభివృద్ధి అనే ప్రాతిపదికన ఎన్నికలు జరిగితే చరిత్రలో కొంత మంది నేతలకు ఓటమి అనేదే ఉండకూడదు. అయినా వారెవరూ తాము అభివృద్ధి చేయకుండా కుల రాజకీయాల్ని చేసి ఉంటే గెలిచి ఉండేవాళ్లమని అనుకోలేదు. మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు అంటే అది రాజకీయం. ప్రజాస్వామ్య రాజకీయాలు అంటే అంతే. ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారు.. ఎందుకు తిరస్కరిస్తారో అంచనా వేయలేం. అయితే తెలంగాణలో ప్రజలు కేటీఆర్, కేసీఆర్‌లను వద్దనుకోవడానికి .. అభివృద్ధి కారణం కాదు. ఈ విషయంలో ప్రజలు బీఆర్ఎస్ కు మేలైన మార్కులు వేస్తారు. అయినా అధికారంలో ఉండకూడదని కోరుకున్నారు. దానికి కారణం ఖచ్చితంగా యూట్యూబ్ చానళ్లు పెట్టలేకపోవడం కాదు. ఎందుకంటే.. కాంగ్రెస్ కు పది శాతం



మీడియా.. ఆన్ లైన్ మీడియా సపోర్ట్ ఉంటే.. మిగతా 90 శాతం బీఆర్ఎస్‌కే ఉంది. లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ కు అత్యంత కీలకం. ఫలితాలు తేడా వస్తే పార్టీ ఉనికిపైనే ప్రభావం చూపుతుంది. ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకున్న తరవాత లోపాలు సవరించుకుని ప్రయత్నిస్తే కోలుకునే అవకాశం ఉంటుంది. అలా కాకుండా.. ప్రజలే తప్పు చేశారని అనుకుని.. వారు పశ్చాత్తాప పడతారని భావిస్తూ ఆత్మ వంచన చేసుకుంటే.. ఇంకా ఇంకా నష్ట పోతామని పలువురు నేతలు అంతర్గత సంభాష ణల్లో

# ఎన్టీఆర్‌కు వెన్నుపోటును మరచిపోగలమా !

### ఏనాడూ క్షమాపణలు కోరని చంద్రబాబు

### వైకాపా నేతలు పదేపదే ఎద్దేవా

**విజయవాడ,మార్చి29(మరో ఉదయం):**

తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ప్రాంతీయ పార్టీని పెట్టిన ఎన్టీఆర్ అదే పార్టీలో తన సొంత అల్లుడు చంద్రబాబు చేతిలోనే ఘోర పరాభవానికి గురయ్యారు. ఇది కళ్లముందున్న చరిత్ర. అదే ఎన్టీఆర్ జపం చేస్తూ ఇప్పుడు బాబు ఊరేగుతున్నారు. ఈ విషయాలను సరిగ్గా ఎన్నికల సమయంలో అధికార వైకాపా పదేపదే ప్రస్తావించి బాబును దెబ్బకొట్టే ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ ఆవిర్భావ సంబరాలు జరుపుకుంటున్న వేళ ప్రధానంగా ఎన్టీర్ పదవీచ్యుతి గురించి చర్చించాలి. ఎన్టీఆర్‌ను గద్దెదించి అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు నాటి చీకటి రోజుల గురించి చర్చించాలి. లక్ష్మీపార్వతిని అడ్డం పెట్టుకుని ..ఆమెను బూచిగా చూపి ఎన్టీఆర్‌కు బాబు వెన్నుపోటు పొడిచారు. నేటికీ ఈ ఘటనపై ఏనాడు కూడా చంద్రబాబు కానీ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కానీ క్షమాపణలు కోరలేదు. తెలుగుదేశం పార్టీని, సిఎం పదవిని వెన్నుపోటుతో లాక్కున్న చంద్రబాబు ఏనాటికీ క్షంతవ్యుడు కాదని కొడాలి నాని లాంటి వారు నిత్యం విమర్శిస్తూనే ఉన్నారు. ఎన్టీఆర్ పదవీచ్యుతుడు కాకుండా ఉండివుంటే ఆయన ప్రధాని పదవిని అధిష్టించేవారని కొందరి అభిప్రాయం. ఇకపోతే ఎన్టీఆర్ బొమ్మకు దండలు వేయడం మాత్రం చంద్రబాబు బాగా అలవాటు చేసుకున్నారు. రెండెకరాల ఆసామి అయిన చంద్రాబాబు రాజకీయాల్లో వేలకోట్లు ఎలా సంపాదిం చాడో చర్చించాలి. కాంగ్రెస్ హయాంలో ఇందిర ప్రధానిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే అదే కాంగ్రెస్‌తో చంద్రబాబు తన రాజకీయ ప్రాపకం కోసం జట్టుకట్టాడు. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ పెద్దల పాదాల కింద పడి నలుగుతున్న రోజుల్లో... మాటిమాటికి ముఖ్య మంత్రులను మారుస్తూ, వారిని అవహేళన చేస్తూ, కీలుబొమ్మలుగా ఆడిస్తున్న రోజుల్లో... తెలుగు వారంటే మద్రాసీలుగా పరిగణిస్తున్న రోజుల్లో.. తెలుగువారి ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. కాంగ్రెస్ పాలనపై ఎన్టీఆర్ దండయాత్రచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో పార్టీని అధికారం లోకి తీసుకుని వచ్చి సంచలనం సృష్టించారు. తెలుగు ప్రజల పౌరుష ప్రతాపాలకు పదును పెట్టగల కార్యశూరుడి ఎన్టీఆర్ ఆవిర్భవించారు. అద్భుతమైన పాలన అందించారు. కానీ నమ్మి నెత్తిన పెట్టుకున్న సొంత అల్లుడు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి వెన్నుపోటు పొడిచారు. నాటి గవర్నర్ కృష్ణకాంత్‌ను అడ్డంపెట్టుకుని అధికారాన్ని చంద్రబాబు చెర పట్టారు. ఈ క్రమంలో చంద్రబాబు క్యారెక్టర్‌పై టిడిపి కార్యకర్తలు చర్చించాలి. ఓట్లేసి గెలిపించిన నేతను పదవీచ్యుతుడిని చేశారు. సొంత మామ అన్న కనీస గౌరవం లేకుండా పదవికోసం అక్రమ రాజకీయాలకు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు పాల్పడిన తీరుపై తెలుగుజాతి మండిపడుతోంది. చంద్రబాబు ఆ తరవాత ఎప్పుడూ సొంతంగా ఏనాడూ గెలవలేదు. వాజ్‌పేయ్ హవాలో,మోడీ హవాలో మాత్రమే గెలిచిన సందర్భం గమనించాలి. ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తే బాబు దానికి తూట్లు పొడిచే మద్యానికి బార్లాగా గేట్లు తెరిచారు. ఇవాళ మద్యపాన నిషేధం గురించి జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న టిడిపి లేదా చంద్రబాబు.. ఆనాడు ఉమ్మడి ఎపిలో మద్యపాన నిషేధాన్ని ఎందుకు ఎత్తివేశారో చెప్పాలి. ప్రజలు దీనిని నిలదీయాలి. నిజానికి ఓ సమున్నత లక్ష్యంతో ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చారు. ఎన్టీఆర్ నుంచి అధికారన్ని లాక్కున్న చంద్రబాబు అలా ఎన్టీఆర్ పథకాలకు తూట్లు పొడిచారు. కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలకు పెంచారు. జనతా వస్త్రాలను పక్కన పెట్టారు. పేదలను విస్మరించి పెద్దలతో జతకట్టారు. ఇన్ని రకాలుగా టిడిపిని భ్రష్టు పట్టించిన చంద్రబాబు ఇవాళ ఎన్టీఆర్‌ను తలచుకుంటూ.. ఆయనకు నివాళి అర్పించినంద మాత్రాన పాపాలు కడిగేసుకున్నట్లు కాదు. 1982 మార్చి 29న ఎన్టీఆర్ పార్టీ ప్రకటించిన సందర్భం ఓ ఉద్విగ్నమైనది. ఆరోజు హైదరాబాద్, సాయకాలం పూట న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్.. ఎన్టీఆర్ అభిమానులతో ఆ ప్రాంగణం సందడిగా ఉంది. తెలుగువారి తెరవేలుపు నందమూరి తారకరామారావు పార్టీ ప్రకటన చేస్తారని తెలియడంతో యువత కూడా పెద్ద ఎత్తున వచ్చింది. ప్రాంగణం జనంతో నిండిపోయింది. అప్పుడే ఎన్టీఆర్ రావడంతో కోలాహలం మొదలయ్యింది.. రాజకీయ ప్రవేశం గురించి చెప్పిన ఎన్టీఆర్ పార్టీ పేరు కూడా అక్కడే ప్రకటించారు. ఓ అరగంట పాటు ప్రసంగించారు. పార్టీ పేరు తెలుగుదేశం అని అనగానే కేరింతలు, చప్పట్లతో ఆ ప్రాంగణం మారుమోగింది. అలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ప్రాంతీయపార్టీల చరిత్రలోనే ఓ కొత్త శకానికి నాంది పలికింది. ఆనాడు పార్టీ ప్రకటించిన సందర్భంలో ఈనాటి చంద్రబాబు లేడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉన్నాడు. ఎన్టీఆర్ పై పోటీచేసి ఓడిస్తానని ప్రకటించాడు. అలా ప్రకటించి ఎన్నికల్లో ఓడిపోయాడు. తరవాత అల్లుడు అన్న ట్యాగ్‌తో పార్టీలో చేరి ఎన్టీఆర్‌నే మింగిన ఘనుడు చంద్రబాబు. దీనిని చరిత్ర కాదనలేని సత్యం. అలా పార్టీని ప్రకటించిన ఎన్టీఆర్ చైతన్య రథం సిద్ధం చేసుకుని.. కుమారుడు హరికృష్ణ సారథిగా ముందుకి కదిలారు. తెలుగుదేశం పిలుస్తోంది..రా..కదలిరా అనే నినాదం ఊరూరా మార్మోగింది. ప్రజల అభిమానానికి దాసోహమంటూ అడుగడుగునా ఆయనకు జననీరాజ నాలు పలికారు. రాష్ట్రచరిత్రలో అలాంటి చైతన్య యాత్ర మరొకటి లేదనిపిస్తుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీని.. కొన్ని నెలల వయసున్న పసికందు లాంటి పార్టీ చిత్తు చేసి ఓడించడం చరిత్ర లోనే అపూర్వం. ఆ ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. ఎన్టీఆర్ ప్రచార ప్రభంజనం కాంగ్రెస్ అధికార మదాన్ని మట్టికరిపించింది. కేవలం తొమ్మిదినెలల క్రితం అంకురార్పణ జరిగిన పార్టీ అధికారపార్టీ అంచనాలకి అందని రీతిలో అపూర్వ విజయం సాధించింది. 1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. తెలుగుదేశం 199 సీట్లు సాధించింది. కాంగ్రెసుకి కేవలం అరవై మాత్రమే దక్కాయి. ఈ విజయం రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లోనే ఓ అద్భుత విజయం. పోటీ చేసింది ఎవరైనా ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుంటే చాలు విజయం వరించింది. తెలుగుదేశం జెండా రాష్ట్రం నలుమూలలా సగర్వంగా రెపరెపలాడింది. అలా కాంగ్రెస్‌లో ఓటమిపాలైన చంద్రబాబు అధికారంలో ఉన్న ఎన్టీఆర్ పంచన చేరి.. మామకే వెన్నుపోటు పొడిచన తీరు తెలుగుజాతి ఏనాడు మరచిపోదు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,మార్చి29(మరో ఉదయం):**

తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎపి హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, తిరుపతి జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, తిరుపతి మాజీ ఎంపి గురుమూర్తి, తెలంగాణ ఎమ్మెల్యే వినోద్ కుమార్, తెలంగాణ బిసి కమిషనర్ చైర్మన్ కృష్ణమోహన్ రావు వెళ్లి తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు. వీరితోపాటు ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు హీరో రాజేంద్ర ప్రసాద్, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, తిరుపతి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ ఉన్నారు. దర్శనానంతరం వీరిని ఆలయ అర్చకులు రంగనాయకుల మండపంలో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఊసరవెల్లి కన్నా అధ్వాన్నం వివేక్ రాజకీయం

### ఆస్తులు కాపాడుకునేందుకే కొడుక్కు టిక్కెట్

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఘాటు విమర్శలు

**మందమర్రి,మార్చి29(మరో ఉదయం):**

బీఆర్ఎస్‌ను కుటుంబ పాలన అని విమర్శించిన ఎమ్మెల్యే వివేక్.. తన కుటుంబంలో ఇద్దరికి ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన కాదా అని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రశ్నించారు. ఆస్తులను కాపాడుకునేందుకే ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా వివేక్ కుటుంబం పార్టీలు మారుతూ అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గంలోని మందమర్రిలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి బాల్కసుమన్ ప్రచారం నిర్వహించారు. గత 50 ఏండ్లుగా వివేక్ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తే ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీ కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది ఆగర్భ శ్రీమంతుడికి, భూగర్భ గని కార్మికుడికి మధ్య జరుగుతున్న పోటీ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందరని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తనకు సింగరేణి బొగ్గు కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ఎన్నికలు రాగానే వలస పక్షులు వస్తుంటారని, తాము గెలవడానికి గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థిది వారసత్వ రాజకీయమని, గత 50 ఏండ్లుగా పదవులు అనువిస్తూ వివేక్ కుటుంబం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వాళ్ల ఆస్తుల రక్షణకు ఎన్ని పార్టీలైనా మారుతారని, ఎన్నికల్లో గెలిస్తే ప్రజల మధ్య ఉండకుడా.. వ్యాపారాలు, పరిశ్రమలు చూసుకుంటూ హైదరాబాద్‌లో ఉంటారని విమర్శించారు.

# స్టేషన్ ఘనపూర్‌లోనే తేల్చుకుంటాం

## కడియంకు పెద్ది సుదర్శన్ హెచ్చరిక

**వరంగల్,మార్చి29(మరో ఉదయం):**

స్టేషన్ ఘన్‌పూర్‌లో మీటింగ్ పెడుతున్నాం...నీ సంగతి తేలుస్తాం అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. నేడు సభ పెట్టి నువ్వేంటో..నీ సంగతేంటో తేలుస్తామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓ చీడ పురుగు అని పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరి పదేండ్ల కాలంలో ఎన్నో పదవులు అనుభవించారు. ఆ గౌరవం కేసీఆర్ కల్పించారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. మీరు లేనప్పుడే స్టేషన్ ఘన్‌పూర్‌లో కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగిరింది. ఆనాటి టీఆర్ఎస్‌లో మీకు చావుదెబ్బ తగిలింది. 2001లో పార్టీ పుట్టినప్పుడే అన్ని మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీలు గెలిచాం. గులాబీ కోటలో చీడ పురుగుల్లా వచ్చి.. కోటను నాశనం చేసేందుకు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. రేపటి మీటింగ్ బ్రహ్మాండంగా సక్సెస్ అవుతుంది. అందరూ కేసీఆర్ వెంటే ఉంటారు అని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.పదేండ్ల కాలంలో ఏ ఒక్క రోజు కూడా కడియం ఖాళీ లేరు. ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశం ఇచ్చారు కేసీఆర్. పార్టీ నాయకులు అహర్నిశలు కష్టపడి, పని చేసి ఎంపీగా గెలిపించారు. ఇతర నాయకులు మీ కోసం ఎంతో త్యాగం చేశారు. ఆత్మ విమర్శ చేసుకోవాలి. మీరు టీఆర్ఎస్‌లోకి వచ్చినప్పుడు మీతో పది మంది కూడా రాలేదు. ఇవాళ మీతో పది మంది కూడా రారు. నిత్యం విలువల గురించి మాట్లాడటం బంద్ పెట్టాలి. మీరే పునీతులు అని ఇతరులు అపవిత్రలు అనే మాటలు ఇక చెల్లవు అని కడియం శ్రీహరిని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

# ఏప్రిల్ 2న తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,మార్చి29(మరో ఉదయం):**

తిరుమల వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 9న ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 2న ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని( అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారని చెప్పారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని వివరించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి, సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని తెలిపారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తామని పేర్కొన్నారు.



# సినిమా వార్తలు




## మీ సినిమా హిట్ కొట్టడం ఖాయం

### పార్టీ ఇవ్వాల్సిందేనన్న రష్మిక మందన్నా

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ట్రైలర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ట్రైలర్‌పై రష్మిక ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 'ఫ్యామిలీ స్టార్' చాలా బాగుంది. నాకు చాలా ఇష్టమైన విజయ్ దేవరకొండ, పరశు రామ్.. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఏప్రిల్ 5 కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మీరు తప్పకుండా హిట్ కొడతారు. హిట్ కొట్టిన తర్వాత నాకు పార్టీ కావాలని అంటూ రష్మిక పోస్ట్ పెట్టింది. కాగా దీనిపై విజయ్ రిప్లయ్ ఇస్తూ క్యూటెస్ట్ అంటూ పెట్టాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మరో సినిమాకు సైన్ చేసిన విశ్వక్‌సేన్




టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. శుక్రవారం విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ టైటిల్‌ను ఫైనల్ చేశారు.తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11వ సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి లో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో 12 చిత్రంలో నటిస్తున్నాడు.

## టిల్లు స్క్వేర్.. తరహాలో డిజె టిల్లు

### లిప్‌లాక్‌లతో కట్టిపడేసిన అనుపమ

సిద్దు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వర్ జంటగా నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ టిల్లు స్క్వేర్. 'డీజే టిల్లు' చిత్రంతో ఒక్కసారిగా సినీప్రియుల్లో భారీ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఆ సినిమాలో టిల్లుగా అతడు చేసిన అల్లరి అందర్నీ కడుపుబ్బా నవ్వించింది. దీంతో ఇప్పుడా పాత్రతో మరోమారు థియేటర్లలో నవ్వులు పూయించేందుకు 'టిల్లు స్క్వేర్' వచ్చేశాడు. ఈసారి ఇందులో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. టీజర్, ట్రైలర్లలో చూపించిన కంటెంట్ 'డీజే టిల్లు' తరహాలోనే వినోదాత్మకంగా ఉండటం.. విడుదలకు ముందే పాటలు కూడా మంచి ఆదరణ దక్కించుకోవడంతో అందరి దృష్టి ఈ సీక్వెల్‌పైనా పడింది. రాధిక (నేహాశెట్టి)తో పాత పంచాయితీ ముగిశాక టిల్లు (సిద్ధు జొన్నలగడ్డ) సొంతంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రారంభిస్తాడు. పాత గొడవలన్నీ మర్చిపోయి మళ్లీ తనదైన శైలిలో సరదాగా జీవితాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తుంటాడు. సరిగ్గా అప్పుడే అతని జీవితంలోకి లిల్లీ (అనుపమ పరమేశ్వరన్) అనే మరో అందమైన అమ్మాయి ప్రవేశిస్తుంది. వాళ్లిద్దరూ అనుకోకుండా ఓ పబ్‌లో కలుసుకుంటారు. ముందు టిల్లు ఆమెతో మాట కలుపుతాడు. అతడి మాటలు.. వ్యవహారశైలి నచ్చి ఆమె తనతో పెదవి కలుపుతుంది. అంతే.. అదే రాత్రి ఇద్దరూ ఒక్కటవుతారు. కట్ చేస్తే తెల్లారేసరికి గదిలో ఒక లెటర్ పెట్టి లిల్లీ అక్కడ్నుంచి వెళ్లిపోతుంది. కానీ, ఆ ఒక్క పూటలోనే ఆమెను మనసంతా నింపేసుకున్న టిల్లు ఆ ఆలోచనలతో పిచ్చివాడైపోతాడు. ఆమెను వెతికి పట్టుకోవడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తాడు. ఈ క్రమంలో నెల తర్వాత లిల్లీ ఓ ఆస్పత్రిలో టిల్లుకు ఎదురుపడుతుంది. తను గర్భవతినని చెప్పడంతో టిల్లు షాకవుతాడు. ఆ తర్వాత తనని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంటికి తీసుకొస్తాడు. ఈలోపు మళ్లీ టిల్లు పుట్టినరోజు వస్తుంది. ఆరోజు లిల్లీ అతన్ని తన అపార్ట్‌మెంట్‌కు రావాలని కోరడంతో తను అక్కడికి వెళ్తాడు. తీరా చూస్తే అది రాధిక (నేహా శెట్టి) ఫ్లాట్. మరి అక్కడికి వెళ్లాక టిల్లుకు ఎదురైన సమస్య ఏంటి? రాధిక, లిల్లీకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దుబాయ్ నుంచి వస్తున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ మహబూబ్ (మురళీశర్మ)కు ఈ కథకు ఉన్న లింకేంటి? అతన్ని చంపాల్సిన మిషన్‌లోకి టిల్లు ఎందుకొచ్చాడు? అన్నది మిగతా కథ. సీక్వెల్ కథ కూడా తొలి భాగం తరహాలోనే సింపుల్ లైన్‌లో సాగిపోతుంది. కాకపోతే మరోసారి టిల్లు పాత్రే ఆ సాధారణమైన కథను అసాధారణమైన నటనతో అద్భుతంగా నిలబెట్టేసింది.లిల్లీ పాత్ర పరిచయ సన్నివేశాలు.. టిల్లు ఠక్కున ఆమె మాయలో పడిపోవడం.. ఒక్క రాత్రిలోనే ఇద్దరూ ఒక్కటవ్వడం.. ఇలా అంతా రాధిక ఎపిసోడ్ మరోసారి లిల్లీ వెర్షన్‌లో పునరావృతమవుతున్నట్లు అనిపిస్తుంది. ఇక టిల్లు తన బర్త్‌డే పార్టీని వదిలేసి లిల్లీని వెతుక్కుంటూ పాత రాధిక అపార్ట్‌మెంట్‌కే వెళ్లడం.. ఆరోజు చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ మళ్లీ అదే సమస్యలోకి దిగడం ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత నుంచే ఈ కథలో కొత్త కోణం బయటకొస్తుంది. నిజానికి ఈ మధ్యలో సాగే తతంగమంతా కొందరికి పాత కథను మళ్లీ చూస్తున్నామన్న అనుభూతి కలిగించినా టిల్లు పాత్ర చేసే అల్లరితో అదంతా కొట్టుకుపోతుంది.



## నటులు ఎక్కడైనా నటులే కదా

### ఇందులో నార్త, సౌత్ భేదాలెందుకన్న ప్రియమణి

సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ అనే చర్చ సినీ పరిశ్రమలో ఎప్పుడూ ఉంటుంది. ఇప్పటికే పలువురు తారలు ఈవిషయంపై స్పందించారు. తాజాగా నటి ప్రియమణి ఈ అంశంపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాది నటీనటులు అన్ని భాషల్లోనూ సత్తా చాటుతున్నారు. సౌత్ ఇండియాకు సంబంధించిన పాత్ర కాబట్టి మీకు అవకాశమిస్తు న్నామని కొందరు బాలీవుడ్ దర్శకులు అంటుంటారు. త్వరలోనే ఈ ధోరణిలోనూ మార్పు రావాలని కోరుకుంటున్నా. మేము ఇక్కడి వాళ్లమే అయినా.. హిందీ భాషను అనర్గళంగా మాట్లాడగలం. అంతేకాదు అందంగా కూడా ఉంటాం. కాకపోతే మా రంగు నార్త్ వాళ్లంత ఫెయిర్‌గా ఉండదంతే. కానీ అది పెద్ద విషయమేమీ కాదు. సౌత్ నుంచి వచ్చే నటీనటులకు అన్ని భాషలపైనా అవగాహన ఉంటుంది. డైలాగులు చెప్పేటప్పుడు గ్లామర్ తప్పులు ఉన్నా.. భావోద్వేగాలను సరిగ్గా పండిస్తాం. అయినా.. నార్త్, సౌత్ అని వ్యత్యాసం చూడకూడదు. అందరూ భారతీయ నటీనటులే' అని అన్నారు. ఇక ప్రియమణి ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ అయ్యారు. గతేడాది రెండు సూపర్ హిట్లు అందుకున్న ఆమె ప్రస్తుతం 'మైదాన్' కోసం ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. భారత దిగ్గజ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం జీవితం ఆధారంగా అమిత్‌శర్మ దీనిని తెరకెక్కించారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com